ఆటంకాలను అధిగమించి..

జీవితం ఏ ఒక్కరికీ వడ్డించిన విస్తరి కాదు. వచ్చిన ఆటుపోట్లను ఎదుర్కొంటూ ధైర్యంగా ముందుకు సాగటం ఒక్కటే మార్గం. ఆ మార్గంలో ఎదురయ్యే అవరోధాలను అధిగమిస్తూ ముందుకు సాగితే ఎంచుకున్న లక్ష్యాన్ని సాధించవచ్చునని నిరూపించారు గాండ్లపెంట మండలం తూపల్లి గ్రామస్తులు. పచ్చళ్ల తయారీతో ఆర్థిక స్వావలంబన సాధిస్తూ మరో పది మందికి ఆదర్శంగా నిలిచారు.

- పచ్చళ్ల తయారీతో జీవనోపాధి
- తూపల్లి మామిడి పచ్చళ్లకు అంతర్రాష్ట్ర ఖ్యాతి


మామిడికాయలను ముక్కలు చేస్తున్న మహిళలు

గాండ్లపెంట: మండలంలోని తూపల్లి గ్రామంలో దాదాపు 20 నుంచి 25 కుటుంబాలు కేవలం పచ్చళ్ల తయారీపైనే ఆధారపడి జీవనం సాగిస్తున్నాయి. మామిడి కాయల సీజన్‌లో పచ్చడి వేసి డ్రమ్ముల్లో నిల్వ ఉంచి ఏడాది పాటు కర్ణాటకలోని రాయచూర్, గుల్బర్గా, వాడి, షోలాపూర్ తదితర పట్టణాల్లో విక్రయాలు చేస్తున్నారు.

రోజూ రూ.300 కూలి

పచ్చళ్ల తయారీకి అవసరమైన మామిడి కాయలను రాయచోటి, మదనపల్లి మార్కెట్ నుంచి తూపల్లి వాసులు కొనుగోలు చేస్తున్నారు. టన్ను రూ.18వేల నుంచి రూ.20 వేల వరకు వెచ్చించి ఒక్కొక్కరు 5 నుంచి 10 టన్నుల కాయలు కొనుగోలు చేస్తున్నారు. పచ్చళ్ల తయారీతో గ్రామంలోని 200 మంది మహిళలు ఉపాధి పొందుతున్నారు. రోజూ ఉదయం 9 నుంచి సాయంత్రం వరకూ మామిడికాయలు ముక్కలు చేస్తే రూ.300 కూలి చెల్లిస్తున్నారు. సీజన్ మొదలు కాగానే పది రోజుల పాటు క్రమం తప్పకుండా పనులు ఉంటాయి. కోసిన మామిడి కాయల ముక్కలను డ్రమ్ముల్లో నింపి వాటికి నూనె, కారం, ఉప్పు, పసుపు, ఆవాలు, మెంతులు తదితర మసాలా దినుసులు కలిపి నెల పాటు ముురగ బెడతారు. అనంతరం సొంత వాహనాల్లో కర్ణాటకకు తరలించి 15 రోజుల పాటు వీధి వీధికీ తిరిగి కిలో రూ.80 చొప్పున విక్రయిస్తున్నారు.

వ్యవసాయం గిట్టుబాటు కాక..



నాకున్న ఐదు ఎకరాల పొలంలో సంప్రదాయ పంటల సాగు చేసేవాడిని. అయితే అతివృష్టి, అనావృష్టితో పంట నష్టపోయి పెట్టుబడులు కూడా చేతికి అందక నానా ఇబ్బందులు పడ్డాను. దీంతో పచ్చళ్ల తయారీపై మనసు పెట్టా. ఈ వ్యాపారంలో నెలకు రూ.10వేల నుంచి రూ.12 వేల వరకూ ఖర్చులు పోను ఆదాయం బాగానే ఉంటోంది.

– పోరెడ్డి ఓబుళరెడ్డి, తూపల్లి

ఆర్థిక ఇబ్బందులు తొలిగాయి



మామిడి పచ్చళ్ల వ్యాపారం లేకపోతే గ్రామంలో కుటుంబాలను నెట్టుకు రాలేం. నెలలో 15 రోజులు గ్రామంలో ఉంటే 15 రోజుల పాటు వ్యాపారానికి వెళ్లి వస్తున్నాం. ఆదాయం బాగానే ఉంటోంది. దీంతో పిల్లల చదువులకు ఇబ్బంది లేకుండా పోయింది. బ్యాంక్ అధికారులు రుణాలు మంజూరు చేస్తే మాలాంటి చిరువ్యాపారులకు లాభదాయకంగా ఉంటుంది. – ఆలంవలీ, వ్యాపారి, తూపల్లి

క్లుప్తంగా

పనులు అడ్డుకున్న జనసేన నాయకులు


పైపులైన్ పనులు నిలిపి వేసిన దృశ్యం

ధర్మవరం రూరల్: మండలంలోని రేగాటిపల్లి ఎస్సీ కాలనీలో చేపట్టిన తాగునీటి సరఫరా పైప్ లైన్ పనులను జనసేన నాయకులు అడ్డుకున్నారు. ఎస్సీ కాలనీకి వేసిన పైప్‌లైన్ బ్లాక్ కావడంతో పంచాయతీ నిధులతో కొత్త పైప్ లైన్ పనులు చేపట్టినట్లు సర్పంచ్ సురేష్‌రెడ్డి తెలిపారు. ఆ సమయంలో స్థానిక జనసేన నాయకులు అక్కడకు చేరుకుని పనులు అడ్డుకున్నారు. పంచాయతీ పరిధిలో ఏ పనినైనా తమ ద్వారా చేయించాలని, ఇతరులు చేస్తే సహించబోమని హెచ్చరికలు జారీ చేశారు. అనంతరం జేసీబీని పోలీసులకు అప్పగించారు. కాగా, వారం రోజుల క్రితం రేగాటిపల్లి పంచాయతీలోని ముచ్చురామి గ్రామంలోనూ రక్షిత తాగునీటి పథకం బోరు మరమ్మతుల అంశంలోనూ జనసేన నాయకులు అడ్డుకున్నారని, ఇది సరైన పద్ధతి కాదని సర్పంచ్ హితవు పలికారు.

రహదారి భద్రత.. అందరి బాధ్యత


ఇసుక టిప్పర్ రికార్డులు పరిశీలిస్తున్న పోలీసులు

బత్తలపల్లి: రహదారి భద్రతను అందరూ బాధ్యతగా స్వీకరించాలని బత్తలపల్లి ఎస్ఐ సోమశేఖర్ పిలుపునిచ్చారు. బుధవారం బత్తలపల్లి బైపాస్ రోడ్డులో సిబ్బందితో కలిసి వాహన తనిఖీలు చేపట్టారు. ఇసుక రవాణా చేస్తున్న పలు వాహనాలను నిలిపి అనుమతి పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించారు. రికార్డులేని వాహనాలకు జరిమానాలు విధించారు. ఇసుక తరలించేటప్పుడు చేపట్టాల్సిన భద్రతా చర్యలపై అవగాహన కల్పించారు.

ఘర్షణలకు పాల్పడితే కఠిన చర్యలు : సీఐ


గ్రామస్తులతో మాట్లాడుతున్న సీఐ శ్యామరావు

తాడిమర్రి/ముదిగుబ్బ: గొడవలు, ఘర్షణలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని గ్రామీణులను ముదిగుబ్బ రూరల్ సీఐ శ్యామరావు హెచ్చరించారు. తాడిమర్రి ఎస్ఐ కృష్ణవేణి, పట్నం ఎస్ఐ రాజశేఖర్, సిబ్బందితో కలసి మండలంలోని పెద్దకోట్ల, సానేవారిపల్లి గ్రామాలలో బుధవారం ఆయన పర్యటించారు. రౌడీషీటర్లు, ట్రబుల్ మాంగర్‌ల ఇళ్లను, గడ్డివాములు, పాడు పడిన ఇళ్లలో తనిఖీలు చేపట్టారు. అనంతరం గ్రామస్తుల సమావేశమై మాట్లాడారు. గ్రామాల్లో గొడవలు, ఘర్షణలకు పాల్పడి ప్రశాంతతకు భంగం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మహిళల నేరాలు, సైబర్ క్రైమ్, రోడ్డు సేఫ్టీపై అవగాహన కల్పించారు.

రీ సర్వే పనుల పరిశీలన

చెన్నేకొత్తపల్లి: మండల పరిధిలోని మేడాపురంలో జరుగుతున్న రీ సర్వే పనులను ధర్మవరం ఆర్డీఓ మహేష్ బుధవారం పరిశీలించారు. పనులను ఏవిధంగా చేస్తున్నారు? ఇప్పటి వరకు ఎంత వరకు పనులు పూర్తి చేశారని గ్రామ సర్వేయర్‌ను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం నిర్ణయించిన గడువులోపు రీ సర్వేను పూర్తి చేయాలని ఆదేశించారు. గ్రామాల్లో సమస్యలు తలెత్తకుండా రీ సర్వేను పక్కాగా పూర్తి చేయాలని తెలిపారు. అనంతరం సర్వే సిబ్బందికి పలు సూచనలు ఇచ్చారు.

గుంతపల్లిలో పరుష

కనగానపల్లి: మండలంలోని గుంతపల్లి గ్రామంలో బుధవారం అక్క దేవతల పరుష నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు గ్రామ సమీపంలోని దేవాలయం వద్దకు వెళ్లి అక్క దేవతలను ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. అనంతరం ఉత్సవ విగ్రహాలను గ్రామంలో ఊరేగించారు.

ఫలించని చికిత్స.. వ్యక్తి మృతి

తలుపుల: తేనెటీగల దాడిలో గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఉడమలకుర్తి ఎస్సీ కాలనీకి చెందిన కె.వేమన్న (83) బుధవారం మృతి చెందాడు. తన కాలనీ సమీపంలోని గుడి వద్ద మంగళవారం వేమన్నపై తేనెటీగలు ఉ దాడి చేశాయి. స్థానికులు ఆయనను కాపాడి కదిరి ఏరియా ఆస్పత్రికి తరలించారు.అనంతరం అనంతపురానికి తీసుకెళ్లారు. అక్కడ చికిత్సకు స్పందించక ఆయన మృతి చెందాడు. మృతునికి భార్య గంగులమ్మ, ఇద్దరు కుమారులు ఉన్నారు. ఘటనపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

యోగాతో మానసిక ప్రశాంతత

బత్తలపల్లి: యోగాభ్యసనంతో మానసిక, శారీరక ప్రశాంతత చేకూరుతుందని ఎంపీడీఓ నరసింహానాయుడు అన్నారు. బుధవారం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో యోగా కార్యక్రమాన్ని నిర్వహించారు.కార్యక్రమంలో పరిపాలన అధికారి శ్రీనివాసులు, ఏపీఓ ఆదెప్ప, సిబ్బంది, పాల్గొన్నారు.

వార్డుల్లో వసతులు కల్పించండి


కమిషనర్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

పుట్టపర్తి టౌన్: స్థానిక మున్సిపాలిటీ నూతన కమిషనర్‌గా బాధ్యతలు తీసుకున్న క్రాంతికుమార్‌ను ఆయన చాంబర్‌లో బుధవారం మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్‌తో పాటు కౌన్సిలర్లు, వైఎస్సార్‌సీపీ నాయకులు మర్యాద పూర్వకంగా కలసి సన్మానించారు. వార్డుల్లో మౌలిక సదుపాయాల కల్పనకు చొరవ తీసుకోవాలని అభ్యర్థించారు. కమిషనర్‌ను కలసిన వారిలో మున్సిపల్ చైర్మన్ తుంగా ఓబుళపతి, వైస్ చైర్మన్ తిప్పన్న, పట్టణ కన్వీనర్ రవినాయక్, జిల్లా అధికార ప్రతినిధి ఫాటో సాయి, మాజీ కౌన్సిలర్ మాధవరెడ్డి, నాయకులు కేశప్ప, రామయ్య, ఎస్టీడీ నరసింహులు, బెస్త రమేష్, విజయకుమార్ నాయక్ ఉన్నారు.

ఎండీయూ ఆపరేటర్ల పొట్ట కొట్టారు


ఆర్డీఓ మహేష్‌కు వినతి పత్రం ఇస్తున్న ఎండీయూ ఆపరేటర్లు

ధర్మవరం రూరల్: రాష్ట్ర వ్యాప్తంగా రేషన్ లబ్ధిదారులకు ఇంటి వద్దకే నిత్యావసర సరుకులు అందజేస్తున్న ఎండీయూ ఆపరేటర్లను కూటమి ప్రభుత్వం ఉన్నఫలంగా తొలగించి వారి కడుపులు కొట్టిందని ధర్మవరం ఎండీయూ ఆపరేటర్లు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు బుధవారం ఆర్డీఓ మహేష్‌ను కలసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎండీయూ ఆపరేటర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు ప్రతాప్‌రెడ్డి, నాయకులు మామిళ్ల శివ, బాబావలి, రంగస్వామి, దామోదర్, రాజేంద్రనాయక్, సహదేవరెడ్డి, శంకర్ నాయుడు తదితరులు మాట్లాడారు. ప్రజాపంపిణీ వ్యవస్థలో భాగంగా గత ప్రభుత్వంలో ఇంటింటికి వెళ్లి పేదలకు రేషన్ సరుకులను అందించామన్నారు. అప్పట్లో తమను పరీక్షలు, ఇంటర్వ్యూల ద్వారా ఎంపిక చేశారని గుర్తు చేశారు. వీరికి 2027 జనవరి వరకూ కాల పరిమితి ఉందని, ఈ మేరకు అప్పట్లో జీఓను కూడా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం జారీ చేసిందని గుర్తు చేశారు. ఈ తరుణంలో మంగళవారం క్యాబినెట్ సమావేశం నిర్వహించి, ఎండీయూ ఆపరేటర్లను తొలగించాలనే నిర్ణయం తీసుకోవాడం దారుణమన్నారు. కుటుంబాలు వీధిన పడకుండా ఆపరేటర్లను ఆదుకోవాలని కోరారు.

ఎండీయూ ఆపరేటర్లను కొనసాగించాలి

నల్లమాడ: నిత్యావసర సరుకుల పంపిణీలో ఎండీయూ ఆపరేటర్ల సేవలను కొనసాగించాలని కోరుతూ బుధవారం నల్లమాడ మండల తహసీల్దార్ రంగనాయలుకు ఎండీయూ ఆపరేటర్లు వినతి పత్రం అందజేశారు. తొలగింపు నిర్ణయంపై ప్రభుత్వం పునరాలోచించాలని కోరారు.

సంక్షిప్త సమాచారం

నేడు ఎరుకలమ్మ విగ్రహ ప్రతిష్ఠ

గాండ్లపెంట: ఎన్పీ కుంట మండలం ముండ్లవారిపల్లిలో ఎరికలమ్మ విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవం గురువారం నిర్వహించనున్నారు. ఈ మేరకు గ్రామస్తులు తెలిపారు. గురువారం రాత్రి విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవం ఉంటుంది. శుక్రవారం గౌర్త పూజ, యంత్రప్రతిష్ఠ, ప్రాణ ప్రతిష్ఠ, తీర్థప్రసాద వినియోగం ఉంటుందన్నారు.

వైఎస్సార్‌సీపీ నేత మృతి

తలుపుల: మండలంలోని బండ్లపల్లి వైఎస్సార్ కాలనీలో నివాసముంటున్న వైఎస్సార్‌సీపీ నేత వై.రామకృష్ణారెడ్డి (72) మృతి చెందారు. అనారోగ్యానికి గురైన ఆయన తన స్వగృహంలోనే మంగళవారం రాత్రి మృతి చెందినట్లుగా కుటుంబసభ్యులు తెలిపారు. విషయం తెలుసుకున్న వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి పూల శ్రీనివాసులురెడ్డి బుధవారం రామకృష్ణారెడ్డి మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఆయన వెంట పార్టీ మండల కన్వీనర్ ఫయాజ్ అహమ్మద్, సర్పంచ్ కొండారెడ్డి, వివిధ గ్రామాల నాయకులు ఉన్నారు.

ఇసుక ట్రాక్టర్ సీజ్

అమడగూరు: మండలంలోని మహమ్మదాబాద్ సమీపంలో ఇసుకను అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్‌ను సీజ్ చేసినట్లు తహసీల్దార్ రామనాథరెడ్డి పేర్కొన్నారు. ఇసుక తరలిస్తున్న రాజశేఖర్‌ను అదుపులోకి తీసుకుని జరిమానా విధించినట్లు తెలిపారు.

సరుకులు, దుప్పట్ల వితరణ

అమడగూరు: మండలంలోని గాజులపల్లి సమీపంలో ఉన్న మాతృశ్రీ వృద్ధాశ్రమానికి మారుతీపురం గ్రామానికి చెందిన సుధాకర్, ఆయన కుటుంబసభ్యులు బుధవారం నిత్యావసర సరుకులు, దుప్పట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆశ్రమ నిర్వాహకురాలు అరుణజ్యోతి కృతజ్ఞతలు తెలిపారు.

ఎన్ఎంయూ జోన్ సంయుక్త కార్యదర్శిగా సురేంద్ర

కదిరి అర్బన్: నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ కడప జోన్ అదనపు సంయుక్త కార్యదర్శిగా కదిరి డిపో కండక్టర్ పాలెం సురేంద్ర నియమితులయ్యారు. ఈ మేరకు ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వైవీ శ్రీనివాసరావు బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు.

నేడు హనుమజ్జయంతి

బత్తలపల్లి: మండలంలోని పోట్లమర్రి, గుమ్మల్లకుంట, విశ్వనాథపురం, మాల్యవంతం, ముష్టూరు, ఎం.చెర్లోపల్లి, సంగాల గ్రామాల్లోని ఆలయాలలో గురువారం హనుమాన్ జయంత్యుత్సవాలకు ఏర్పాట్లు పూర్తయ్యాయి.

యలకుంట్ల సచివాలయంలో నెట్‌వర్క్ సమస్య

కనగానపల్లి: మండలంలోని యలకుంట్ల గ్రామ సచివాలయంలో నెలకొన్న సాంకేతిక సమస్యతో రెండు రోజులగా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. దీంతో సచివాలయంలో రేషన్‌కార్డుల దరఖాస్తులు, విద్యార్థుల ధ్రువీకరణ పత్రాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసేందుకు సచివాలయ సిబ్బంది అవస్థలు పడుతున్నారు.

రాజీవ్‌గాంధీ వర్ధంతి


కదిరిలో రాజీవ్ గాంధీకి నివాళులర్పిస్తున్న దృశ్యం

కదిరి టౌన్/తనకల్లు: భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతిని బుధవారం కదిరి, తనకల్లులో నిర్వహించారు.కదిరి నియోజవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ కే ఎస్ షానవాజ్, నాయకులు అల్లాబకాష్, నాగభూషణం, బాబు, జైనుల్లా, షబ్బీర్, నాగేంద్ర, రవి, నాగరాజ్, ఫయాజ్, నారాయణ, కాంగ్రెస్ పార్టీ తలుపుల మండల కన్వీనర్ తోపు పారేసు, ఎస్సీ సెల్ మండల కన్వీనర్ నరసింహులు, యూత్ కాంగ్రెస్ కన్వీనర్ సురేష్, నాయకులు వేమనారాయణ; నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలతో అనర్థాలు


మాట్లాడుతున్న సీడీపీఓ జయంతి

నల్లచెరువు: మండలంలోని వి.రమణప్పగారిపల్లిలో సీడీపీఓ జయంతి ఆధ్వర్యంలో కిశోర బాలికల వేసవి శిక్షణా కార్యక్రమం బుధవారం జరిగింది. ఈ సందర్భంగా బాల్యవివాహ వ్యతిరేక చట్టంపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. బాల వివాహాలతో అనర్థాలు పొంచి ఉన్నాయని హెచ్చరించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ రఫీమున్నీషా, అంగన్వాడీ కార్యకర్త వేమనారాయణమ్మ, మహిళా పోలీస్ భాను, తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ మిథున్‌రెడ్డికి ఘన స్వాగతం


ఎంపీ మిథున్‌రెడ్డికి స్వాగతం పలుకుతున్న దృశ్యం

నల్లచెరువు/తనకల్లు: ఉమ్మడి జిల్లా వైఎస్సార్‌సీపీ రీజనల్ కో ఆర్డినేటర్, ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి అనంతపురం వెళ్తున్న సందర్భంగా తనకల్లు మండలం చీకటిమానిపల్లి, నల్లచెరువులో నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ మొండెం రవికుమార్‌రెడ్డి, సీనియర్ నాయకులు నరసింహారెడ్డి, పోరెడ్డి వెంకటరెడ్డి, రమణారెడ్డి, అక్బర్, హైటెక్ రమణ, రఫి, కె.రమణారెడ్డి, ఆలయ కమిటీ మాజీ చైర్మన్ ఆనంద్‌రెడ్డి, సింగల్ విండో మాజీ డైరెక్టర్ ఆదిమూర్తి, మార్కెట్‌యార్డు మాజీ వైస్ చైర్మన్ నాగభూషణ, గోవిందరెడ్డి, ఆనంద్‌రెడ్డి, శ్రీకంఠరెడ్డి, లక్ష్మీపతిరెడ్డి, బావాఖాన్, మంజునాథ, చిన్నపల్లి హరి, షుకూర్, ఇస్మాయిల్, ఇర్ఫాన్, రాజు రాయల్, రామాంజులు, వేమయ్య, మణి, ఆకుల శ్రీనివాసులు, లక్ష్మీపతి రాయల్, మహేశ్వరరెడ్డి, బషీర్, సలీం, ఖాదర్‌వలి, బికారీ సాహెబ్, చీకటిమాని పల్లి వద్ద వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు బైక్ భాస్కర్‌రెడ్డి, నాయకులు కొక్కంటి శ్రీనివాసులునాయుడు, దుశ్శాని నీలకంఠారెడ్డి, జేసీబీ అలి, సిద్దారెడ్డి, పవన్‌కుమార్‌గౌడ్, మస్తాన్, బాబు, గణేష్ తదితరులు

ముమ్మరంగా బడి బయట పిల్లల సర్వే


గంగిరెడ్డిపల్లిలో సర్వే నిర్వహిస్తున్న దృశ్యం

కదిరి అర్బన్: ఏపీ సమగ్ర శిక్ష సంచాలకుల ఆదేశాల మేరకు బుధవారం ఎంఈఓ ఓబుళరెడ్డి, భవిత కేంద్రం ఉపాధ్యాయులు గంగిరెడ్డిపల్లిలో బడి బయట ఉన్న పిల్లల సర్వే చేపట్టారు. ఎంఈఓ మాట్లాడుతూ.. బడి బయట ఉన్న ప్రత్యేక విభిన్న ప్రతిభావంతులైన విద్యార్థులను బడిలో చేర్పించాలన్నారు. విభిన్న ప్రతిభావంతులకు పాఠశాలలో ప్రభుత్వం ఎన్నో సదుపాయాలు కల్పిస్తోందన్నారు. వీటిని అందిపుచ్చుకుని ప్రతి విద్యార్థి సమగ్రాభివృద్ధి చెందాలన్నారు. కార్యక్రమంలో భవిత కేంద్రం ఉపాధ్యాయులు ఆన్వేష్, సౌజన్య పాల్గొన్నారు.

యువకుడి ఆత్మహత్యాయత్నం

గుత్తి రూరల్: తొండపాడు గ్రామంలో ఓ యువకుడు బుధవారం ఆత్మహత్యకు యత్నించాడు. పోలీసులు తెలిపిన వివరాలు.. గ్రామానికి చెందిన చిరంజీవి ట్రాక్టర్ డ్రైవర్‌గా పని చేస్తూ జీవనం సాగించేవాడు. గత కొన్ని నెలలుగా అతడు కుటుంబ సమస్యలు, ఆర్థిక సమస్యలతో బాధపడుతుండేవాడు. ఈక్రమంలో బుధవారం టి.కొత్తపల్లి గ్రామ శివార్లలోకి చేరుకుని ఆత్మహత్య చేసుకుంటున్నానని స్నేహితులు, బంధువులకు ఫోన్ చేసి పురుగుల మందు తాగాడు. సమాచారం అందుకున్న కుటుంబ సభ్యులకు ఘటనాస్థలానికి చేరుకుని అపస్మారక స్థితిలో ఉన్న అతడిని బైక్‌పై గుత్తి ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం అనంతపురం ప్రభుత్వాస్పత్రికి తీసుకెళ్లారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వైఎస్సార్‌సీపీలో పలువురికి పదవులు

వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు జిల్లాలోని ఆ పార్టీ నాయకులు పలువురికి పదవులు దక్కాయి. ఈ మేరకు పార్టీ కేంద్ర కార్యాలయం బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది.



- **తనకల్లు:** పార్టీ మండల ఉపాధ్యక్షులుగా కొండకమర్ల ముస్తఫా, సి.మోహన్, జనరల్ సెక్రటరీలుగా రమణారెడ్డి, లక్ష్మీరెడ్డి, నాగేంద్ర, షేక్ రెడ్డిపీరాను ఎంపిక చేశారు. సెక్రటరీలుగా కె.నరసింహారెడ్డి, జయరాంనాయక్, నాగమణి, వెంకటేష్, రాజారెడ్డి, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా చంద్ర, బయారెడ్డి, రమణ, లక్ష్మీదేవి, సూర్యనారాయణ, వెంకట నరసప్పనాయుడు, మహదేవారెడ్డి, నవీన్‌కుమార్, నాగేంద్ర, రవి, శివన్న, వెంకటరమణారెడ్డి, రెడ్డెప్పరెడ్డి, నర్సిరెడ్డి, గోపాల్‌నాయక్, బీరప్ప, శివనాథరెడ్డి, రాజశేఖర్, జనార్దన్‌రెడ్డి, పూల శంకర్, రెడ్డిబాషా, నాగిరెడ్డికి అవకాశం కల్పించారు.
- **తలుపుల:** మండల ఉపాధ్యక్షులుగా ఎం.జయరాములు, బి.మధుసూదన్‌రెడ్డి.జనరల్ సెక్రటరీలుగా టి. ఎర్రమరెడ్డి, పి.పెద్దినాయుడు, పి.దివాన్‌వలి, బి.హరి. సెక్రటరీలుగా డి.తులసిరెడ్డి, ఎం.పతినాయుడు, ఈ.శ్రీనివాసులు నాయక్, ఓ.సుబ్బారెడ్డి, పి.అర్పుల్లాఖాన్. ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా మరో 20 మందిని ఎంపిక చేశారు.
- **కదిరి అర్బన్:** మండల ఉపాధ్యక్షులుగా ఈ.హనుమంతరెడ్డి, జి.లోకేష్‌యాదవ్, జనరల్ సెక్రటరీలుగా ఎం.రవీంద్రారెడ్డి, ఎం.ఆంజనేయులు, ఎం.కిరణ్‌కుమార్, సి.మాధవరెడ్డి, కార్యదర్శులుగా జి.వెంకటేష్, బి.గరుడప్ప, కె.బాబాఫక్రోద్దీన్, బి.చంద్రనాయక్, ఎల్.కృష్ణారెడ్డి, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా డి.కృష్ణానాయక్, బి.రాఘవ, కె.వెంకటేష్‌నాయక్, పి.రాంప్రసాదరెడ్డి, ఎస్.భీముడునాయక్, ఎం.శ్రీనివాసులు, బి.రమణానాయక్, ఎస్.ఆంజనేయులు, పి.రామాంజి, కె.కృష్ణారెడ్డి, ఎస్.అప్సర్, ఎస్.భాస్కర్, పి.సోమశేఖర్‌రెడ్డి, టి.లోకేష్, బి.ఆంజనేయులు, వై.నర్సిరెడ్డి, పి.నారపరెడ్డి, వి.రమణానాయక్‌ను నియమించారు.
- **కదిరి టౌన్:** స్థానిక మున్సిపాలిటీ పరిధిలో పార్టీ ఉపాధ్యక్షుడిగా మాచిరెడ్డి సీతారామిరెడ్డి, జనరల్ సెక్రటరీలుగా తవళం సంజయ్‌బాబు, పూల మురళి. సెక్రటరీలుగా మౌలాలీ, మహమ్మద్ అస్వాక్, సాదిక్, పోతులయ్య, ఇర్ఫాన్, మహమ్మద్ అనీష్ ఖాన్, ఇబ్రహీం, లక్ష్మీదేవికి అవకాశం కల్పించారు.
- **నల్లచెరువు:** మండల ఉపాధ్యక్షులుగా ఎస్.మహమ్మద్ రఫి, వై.సోమిరెడ్డి, జనరల్ సెక్రటరీలుగా ఎ.లక్ష్మీపతి, ఎస్.కృష్ణానాయక్, పి. సలీమ్, సి.మధుసూదన్‌రెడ్డి, సెక్రటరీలుగా ఎస్.ఆదినారాయణ, డి.రంగారెడ్డి. పి.నాగముని, డి.తిరుపాల్‌రెడ్డి, ఎ.శ్రీరాములు, ఎక్సిక్యూటివ్ మెంబర్లుగా వై. సురేంద్రరెడ్డి, ఆర్.రామకృష్ణ, పి.వెంకటరమణ, సి.చంద్రశేఖర్‌రెడ్డి, పి.అనిల్, పి.సురేష్, కె.బాలకృష్ణారెడ్డి, పి.కృష్ణమూర్తి, ఎ.గంగాద్రి, జె.నారాయణస్వామి, టి.వెంకటనారాయణ, ఎస్ కమల్‌బాషా, పి.ఆరీఫ్ ఖాన్. నియమితులయ్యారు.
- **గాండ్లపెంట:** మండల ఉపాధ్యక్షులుగా వై.వి.శంకర్ నాయుడు, ఎస్.ఖాజావలి, ఎ.ఆసీఫ్, జనరల్ సెక్రటరీలుగా సమీరుల్లా (షామీర్), గోవిందరెడ్డి, వీరనారాయణ, కృష్ణానాయక్, సూర్యనారాయణ, సెక్రటరీలుగా జై.శివప్రసాద్, శేఖర్‌రెడ్డి, రామిరెడ్డి, చంద్ర, శ్రీనివాసరెడ్డి, రామకృష్ణ, మరో 18 మందిని ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా ఎంపిక చేశారు. అలాగే ఎన్పీకుంట మండల వైఎస్సార్‌సీపీ ఉపాధ్యక్షులుగా ఎన్ సుబ్బారెడ్డి, వి.ఆంజనేయులు, జనరల్ సెక్రటరీలుగా షేక్ ఖాదర్‌బాషా, అమరనాథరెడ్డి, దుద్దుకుంట వెంకటరెడ్డి, తేలూరు ప్రతాప్, చల్లా మహేశ్వరరెడ్డి.సెక్రటరీలుగా బయారెడ్డి, భాస్కర్, సిద్దా ఆంజినప్పనాయుడు, పురుషోత్తంరెడ్డి, ఓబులరెడ్డి, రామచంద్ర, మరో 14 మందిని ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా ఎంపిక చేశారు.
- **నల్లమాడ:** మండల కన్వీనర్‌గా రాగానిపల్లికి చెందిన చిట్టిబాల ఆదినారాయణరెడ్డి, ఉపాధ్యక్షులుగా సీతారాం, కె.రెడ్డెప్ప, ప్రధాన కార్యదర్శులుగా బి. ఓబిరెడ్డి, గోపాల నాయుడు, జి.భాస్కరరెడ్డి, ఇ.చెన్నప్ప, కార్యదర్శులుగా ఎం.రవీంద్ర, షంషీర్ బాషా, టి.వేణుగోపాలరెడ్డి, డి.అశోక్‌యాదవ్, మంగేనాయక్, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా మరో 18 మందిని నియమించారు.
- **అమడగూరు:** మండల కన్వీనర్‌గా తనకంటి జయప్ప, వైస్ కన్వీనర్లుగా ఉత్తప్ప, జనార్దన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శులుగా రవీంద్రనాయక్, హరినాథరెడ్డి, నరసింహులు, వెంకటరెడ్డి, కార్యదర్శులుగా వెంకటరమణ, దామోదర్‌రెడ్డి, నాగభూషణ, ఆంజనేయులు, ప్రభాకర్, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా శ్రీనివాసులు, మనోహర్, సురేంద్రరెడ్డి, ఉత్తప్ప, బాబ్జాన్, తిప్పిరెడ్డి, రంగరామప్ప, గోవర్దననాయక్, ఫక్కీరప్ప, చిన్న వెంకటప్ప, శ్రీరాములు, మహబూబ్‌బాషా, శ్రీనివాసులు, నవీన్‌రెడ్డి, చెంద్రాయుడు, మొహిద్దీన్‌కు అవకాశం కల్పించారు.
- బుక్కపట్నం మండల కన్వీనర్‌గా పాలగుర్ల కేశప్ప, వైస్ కన్వీనర్లుగా మల్లేష్, రంగారెడ్డి, ప్రధాన కార్యదర్శులుగా విజయగోపాల్, నాగభూషణ్, రామ్మోహన్, చిరంజీవి, కార్యదర్శులుగా కృష్ణమూర్తి, గుణశేఖర్‌రెడ్డి, హనుమంతరెడ్డి, నేలకోటప్ప, లక్ష్మానాయక్, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా రామాంజినేయులు, జయప్ప, క్రిష్టప్ప, కృష్ణానాయక్, సూర్యనారాయణ, పవన్, మల్లికార్జున, వెంకటరాముడు, హరికృష్ణారెడ్డి, నాగేష్, హరికృష్ణారెడ్డి, చంద్రహాస్, రమణ, మల్లేష్, వెంకటరాముడు, నరేష్, కేశవని ఎంపిక చేశారు.
- కొత్తచెరువు మండల కన్వీనర్‌గా శ్యామ్‌సుందరరెడ్డి, వైస్ కన్వీనర్లుగా శ్రీరాములు, మహబూబ్‌బాషా, ప్రధాన కార్యదర్శులుగా లింగమయ్య, వెంకట్రామిరెడ్డి, ప్రకాష్, శంకరరెడ్డి, కార్యదర్శులుగా మల్లికార్జున, మహేష్, నారప్ప, శివారెడ్డి, కేశవ, మెంబర్లుగా చంద్రశేఖర్, బద్రీనాథ్‌రెడ్డి, నాగరాజు, రామాంజి, మనోహర్, వెంకటేష్, వాజిద్, శేఖర్, చంద్ర, మనోహర్‌రెడ్డి, తిప్పారెడ్డి, రంగనాయక్, రామకృష్ణ, ఆంజనేయులు, సురేంద్రరెడ్డి, నారాయణస్వామిని ఎంపిక చేశారు.
- ఓడీచెరువు మండల కన్వీనర్‌గా లక్ష్మీపతిరెడ్డి, వైస్ కన్వీనర్లుగా నాగరాజునాయుడు, వీరాంజనేయులు, ప్రధాన కార్యదర్శులుగా రామలింగారెడ్డి, తాజుద్దీన్, గోవిందరెడ్డి, కార్యదర్శులుగా జయరాం నాయుడు, పార్థసారథిరెడ్డి, నయీంబాషా, వెంకటరమణ, తిప్పన్న, మెంబర్లుగా కుమార్‌నాయుడు, అశ్వత్థ, వీరప్ప, కేశవనాయక్, రఘునంద్, శివశంకర్, నాగరాజు, రామచంద్ర, రవికుమార్, కుళ్లాయిరెడ్డి, నారాయణప్ప, మనోహర్, శ్రీనివాసులురెడ్డి, మోహన్‌నాయుడు, శంకర్, లక్ష్మన్న, సూర్యనారాయణ, రంగప్పని నియమించారు.
- పుట్టపర్తి మండల కన్వీనర్‌గా ఈశ్వరయ్య, వైస్ కన్వీనర్లుగా తిరుపాల్‌నాయక్, సురేంద్రరెడ్డి, ప్రధాన కార్యదర్శులుగా నాగరాజు, శంకర్‌రెడ్డి, వెంకటేష్, మల్లికార్జున, కార్యదర్శులుగా రమేష్, నాగభూషణ్, తిమ్మప్ప, నరసింహారెడ్డి, బాలాజీనాయక్, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా రమణ, పెద్దబయప్ప, సల్లాపురప్ప, శంకర్‌రెడ్డి, వెంకటేష్, శ్రీనివాసులు, శ్రీనివాసులు, సుదర్శన్, రమేష్, ప్రసాద్, రమేష్, యర్రదొడ్డి, కిష్టయ్య, కృష్ణానాయక్, గోవింద్‌నాయక్, వెంకటనాయుడు, విజయ్ కుమార్‌ను ఎంపిక చేశారు.
- పుట్టపర్తి నగర పంచాయతీ కన్వీనర్‌గా రవినాయక్, వైస్ కన్వీనర్లుగా భాస్కర్, శ్రీధర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శులుగా ఆటో రాజు, చెన్నకృష్ణ, విజయకుమార్ నాయక్, శ్రీరాములు, కార్యదర్శులుగా భాస్కర్, లోచర్ల వెంకటేష్, వెంకటరాముడు, కిష్టప్ప, చంద్రశేఖర్, మెంబర్లుగా తలారి కేశప్ప, ప్రతాప్, అన్సర్‌బాషా, చంద్రశేఖర్‌రెడ్డి, ఓబులేసు, గోపాల్, బాలకృష్ణానాయక్, నరసింహామూర్తి, గోపాల్‌నాయక్, వెంకట్రాముడు, చెంద్రాయుడు, సాయివిజయ్, చాకల లక్ష్మీనారాయణ, ఆదినారాయణ, అక్కులప్ప, నరసింహులు, ఆటో సూరిని ఎంపిక చేశారు.